



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి : 04 సంచిక : 513 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 05- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/


## నర్సింగ్ కౌన్సిల్..
# పైసా వసూల్

**-లెక్కలు చెప్పకుండా నిధుల దోపిడీ**

**-పదేళ్లుగా ఉన్నతాధికారుల ఇష్టారాజ్యం**

హైదరాబాద్, మార్చి 3 : తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ అనేక అక్రమాలకు నిలయంగా మారింది. ప్రైవేటు నర్సింగ్ కాలేజీల నుంచి పెద్దమొత్తంలో పైసలు వసూలు చేయడం, నర్సుల ఐడెంటిటీ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్‌లో భారీగా డబ్బులు దండుకోవడం, పాలనా వ్యవహారాల్లో అందినకాడికి నిధుల దోపిడీ..








## సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం..
# పరిస్థితి విషమం..

హైదరాబాద్, మార్చి 04: ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు ఆమెను హోలిస్టిక్ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం సింగర్ కల్పనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి
# ముహూర్తం ఖరారు..

**-ఎప్పటి నుంచి అంటే..**

హైదరాబాద్, మార్చి 04: రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖారారు చేశారు.ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు.

# ఎ 'కాంగి రేస్'లో బీసీలు

**-బీసీ డిక్లరేషన్ అమలు దిశగా కాంగ్రెస్ అధిష్టానం అడుగులు**

**-ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎంపికకోసం బడుగుల పట్టు**

**-మున్నూరు కాపు నేతలకే అవశామివ్వాలని నేతల డిమాండ్**

**-రేసులో ముందున్న అధికార ప్రతినిధి డా.కొనగాల మహేష్**



కాంగ్రెస్ పార్టీలో బడుగులకు అవకాశం కల్పించాలన్న చర్చ జరుగుతోంది కామారెడ్డి కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను పక్కాగా అమలు చేయాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు.



## తేల్చి చెప్పేశారు..
# ఆదివారం ఆఖరు..

**- ఆ లోపు అనుమతి లేని హోర్డింగ్‌లు తొలగించకుంటే మేమే తీసేస్తాం**

**- యాడ్ ఏజెన్సీల ప్రతినిధులతో రంగనాథ్**

హైదరాబాద్ సిటీ: అనుమతులు లేని హోర్డింగ్‌లను తొలగించేందుకు ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. నిర్దేశిత గడువులోపు స్వయంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో తామే తొలగిస్తామని స్పష్టం చేశారు.



## ఏటీఎంలో చోరీ యత్నం.. బిగ్ ట్విస్ట్

హైదరాబాద్, మార్చి 04: నగర శివారులోని మైలార్ దేవ్ పల్లి మధుబన్ కాలనీలో ఏటీఎం చోరీ యత్నం కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. దుండగులు ఏటీఎం చోరీకి యత్నించిన సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ఊహించని పరిణామంతో దుండగులు ఒక్కసారిగా అవాక్కయి.. అక్కడి నుంచి పరారయ్యారు. అయితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఎస్బీఐ ఏటీఎంలో చోరీ చేసిన దుండగులే ఈ చోరీకి యత్నించినట్లు తమ విచారణలో పోలీసులు గుర్తించారు.



## అనర్హత వేటు పిటిషన్
# విచారణ వాయిదా

న్యూ ఢిల్లీ పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరమని వ్యాఖ్యానించారు. మీరు నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలని అన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..
# విద్యార్థుల కోసం హెల్ప్ లైన్ నెంబర్

హైదరాబాద్, మార్చి 04: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసింది. మొదటి సంవత్సరం పరీక్షలు.. రేపటి నుంచి అంటే.. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి.



# ఏటీఎంలో చోరీ యత్నం.. బిగ్ ట్విస్ట్

హైదరాబాద్, మార్చి 04: నగర శివారులోని మైలార్ దేవ్ పల్లి మధుబన్ కాలనీలో ఏటీఎం చోరీ యత్నం కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. దుండగులు ఏటీఎం చోరీకి యత్నించిన సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ఊహించని పరిణామంతో దుండగులు ఒక్కసారిగా అవాక్కయి.. అక్కడి నుంచి పరారయ్యారు. అయితే రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఎస్బీఐ ఏటీఎంలో చోరీ చేసిన దుండగులే ఈ చోరీకి యత్నించినట్లు తమ విచారణలో పోలీసులు గుర్తించారు.మైలార్ దేవ్ పల్లి కంటే 30 నిమిషాల ముందు రావిర్యాలలో ఏటీఎంను గ్యాస్ కట్టర్ సహాయంతో ధ్వంసం చేసి.. అందులోని రూ. 13 లక్షల నగదును ఈ దుండగులు ఎత్తికెళ్లారు. అనంతరం కార్లో పరారవుతూ.. మార్గమధ్యంలో మైలార్ దేవ్ పల్లిలోని ఎస్‌బీఐకు చెందిన ఏటీఎంలో చోరీకి విఫలయత్నం చేశారు. ఏటీఎంలలో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించారు.దీంతో ఈ చోరీలకు పాల్పడింది.. హర్యానా మేవత్ గ్యాంగ్ అని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఈ చోరీ ఘటనపై రాచకొండ, సైబరాబాద్ పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ క్రమంలో నిందితులను పట్టుకొనేందుకు 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దుండగుల కోసం ఆ యా బృందాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.



# కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారు.. ఎప్పటి నుంచి అంటే..

హైదరాబాద్, మార్చి 04: రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు.ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ ప్రభుత్వం ఆదేశించారు.ఇంకోవైపు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలంటూ ఇప్పటికే ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో ప్రజలంతా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకొనేందుకు మీ సేవలను క్యూ కట్టారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకానికి రేషన్ కార్డు తప్పని సరి కావడంతో.. వీటి కోసం దరఖాస్తు చేసుకొనే వారి సంఖ్య పెరుగుతోంది.అదీకాక ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టింది. ఆ సర్వేలో సైతం కుటుంబ సభ్యుల ఆదాయం, ఇతర వనరులకు సంబంధించి కీలక సమాచారాన్ని నమోదు చేసింది. దీంతో రాష్ట్రంలోని ప్రజల ఆదాయంపై ప్రభుత్వానికి ఓ నిర్దిష్టమైన సమాచారం ఉంది. దాంతో దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రేషన్ కార్డు అందించేలా రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో



మార్చి 30వ తేదీ తెలుగు సంవత్సరాది.. ఉగాది. ఆ రోజున కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు సీఎం రేవంత్ రెడ్డి తన స్వహస్తాలతో శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉండాలనే ఓ స్పష్టమైన లక్ష్యంతో రేవంత్ సర్కార్ వడి వడిగా అడుగులు వేస్తోంది.

# ఎ 'కాంగి రేస్'లో బీసీలు

**-బీసీ డిక్లరేషన్ అమలు దిశగా కాంగ్రెస్ అధిష్టానం అడుగులు**

**-ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎంపికకోసం బడుగుల పట్టు**

**-మున్నూరు కాపు నేతలకే అవశామివ్వాలని నేతల డిమాండ్**

**-రేసులో ముందున్న అధికార ప్రతినిధి డా.కొనగాల మహేష్**

కాంగ్రెస్ పార్టీలో బడుగులకు అవకాశం కల్పించాలన్న చర్చ జరుగుతోంది%॰% కామారెడ్డి కేంద్రంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను పక్కాగా అమలు చేయాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు. ఇప్పటికే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న విమర్శల నేపథ్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఆయన వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దకూడదన్న వాదన బీసీ నేతల నుంచి వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. జాతీయ నాయకులు సైతం బీసీలకు పెద్దపీట వేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి దాదాపు 15 నెలలు కావొస్తున్న సందర్భంలో.. ఎటువంటి ప్రాధాన్యత లభించని మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించాలని పలువురు కోరుతున్నారు. దీంతో ఈ దఫా ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీగా అవకాశం లభించనుందన్న విశ్వసనీయ సమాచారం మున్నూరుకాపులకు ఊరటనిస్తోంది.ఆంధ్రప్రభ బ్యూరో, గ్రేటర్ హైదరాబాద్ : అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ముందుకు సాగే కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతలకు ప్రాధాన్యతనిచ్చే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు ఎందరో కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ, దేశంలో సంక్షేమ పథకాల అమలు చేయడం, అన్నిరంగాల్లో గ్రామాలను సైతం అభివృద్ధిచేయడం, దేశంలో ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకు వచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది.అంతటి ఘనచరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణాలో అధికారం చేపట్టి దాదాపు 15 నెలలు పూర్తి కావొస్తుంది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్సీ, బీసీ నేత తీన్మార్ మల్లన్న ఘటన చోటు చేసుకోవడం, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జిగా విచ్చేసిన మీనాక్షీ నటరాజన్ సస్పెన్షన్ వేటు వేయడం జరిగిపోయింది. ఈ క్రమంలోనే బీసీల కోసం కామారెడ్డి కేంద్రంగా తమ పార్టీ అధినేతలు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చడం ద్వారా బీసీలకు పెద్దపీట వేసి తీరాలన్న ఆకాంక్ష ఆ పార్టీ ముఖ్య నేతల నుంచి వ్యక్తమవుతోంది.

## ఎమ్మెల్సీ రేసులో మున్నూరు కాపులు..

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటికీ, బీసీ కులాల్లోని మున్నూరుకాపులకు ప్రాధాన్యత లభించలేదన్న ఆవేదన ఆ వర్గం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కేంద్రమంత్రి పదవి ఒకరికి, రాజ్యసభ సభ్యునిగా ఒకరికి, లోక్‌సభ స భ్యులుగా ఇరువురికి అవకాశం కల్పించి, మున్నూరు కాపులకు పెద్దపీట వేసింది.మరోవైపు తెలంగాణలోని ప్రధాన విపక్షమైన బీఆర్ఎస్ సైతం ఒకరిని రాజ్యసభ సభ్యునిగా, ఇరువురికి ఎమ్మెల్సీలుగా మొత్తంగా ముగ్గురికి మున్నూరుకాపు సామాజికవర్గం తరుపున అవకాశం కల్పించినట్లయింది. కాగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కరికీ కూడా అవకాశం కల్పించలేదని, దీంతో ప్రస్తుతం ఎన్నికల నగారా మోగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలోనైనా తమ వర్గానికి



అవకాశం కల్పించాలని మున్నూరుకాపు నాయకులు కోరుతున్నారు. అటు బీసీ నేత తీన్మార్‌పై వేటు, ఇటు బీసీ డిక్లరేషన్ అమలుకు అధిష్టానం అనుకూలంగా ఉండటంతో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన తమకు అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.రేసులో కొనగాల మహేష్ పేరు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మున్నూరుకాపు సామాజికవర్గానికి చెందిన వారికి అవకాశం కల్పించాలన్న వాదన సర్వత్రా వినిపిస్తోంది. బీసీ డిక్లరేషన్ అమలులో భాగంగా ఆ పార్టీ అధిష్టానం కూడా ఆ దశగానే అడుగులు వేస్తున్నట్లు సమాచారం.దీంతో బీసీ సామాజికవర్గానికి చెందిన యువనేతలకు అవకాశం కల్పించడం ద్వారా భావి నాయకత్వానికి సైతం పెద్దపీట వేయాలన్న యోచనతో ఆ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. యువ నాయకత్వానికి ప్రాధాన్యత నివ్వాలని హైకమాండ్ దిశానిర్దేశం చేయటంతో బీసీ మున్నురుకాపు నుండి డా.కొనగాల మహేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఉన్నత విద్యావంతుడైన మహేష్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి కామర్స్ విభాగం నుండి డాక్టరేట్(పీహెచ్డీ) పట్టా పొందారు. తెలంగాణ ఉద్యమంలో ఓయూ కేంద్రంగా క్రియాశీలకంగా పనిచేసి 107 కేసుల్లో 35రోజుల జైలు జీవితం గడిపారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో చేరారు.2014 ఎన్నికల్లో ప్రచార కమిటీ సభ్యుడిగా పని చేసిన మహేష్ తనకున్న విషయ పరిజ్ఞానం, రాజకీయ అంశాలపై పట్టు, వాగ్దాటితో పార్టీలో మంచి గుర్తింపు సొంతం చేసుకున్నారు. దీంతో ఎన్నికల అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీ నియమించింది.11ఏళ్లుగా అధికార ప్రతినిధిగా 3000కు పైగా లైవ్ చర్చల్లో ఆయన పాల్గొని, 50కి పైగా ఎడిట్ పేజీ ఆర్టికల్స్ రాశారు. మహేష్‌ను 2018లో ఏఐసీసీ సభ్యునిగా పార్టీ ఎంపిక చేసింది. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అప్పటి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన మహేష్, ప్రస్తుత అధికార పార్టీ నేతగా ప్రభుత్వంపై, పార్టీ విధానాలపై విమర్శలు గుప్పించే వారిని సమర్థవంతంగా ఎదుర్కొన గలుగుతారన్న పేరు మహేష్ సంపాదించారు.

## మున్నూరు కాపులకు అవకాశం కల్పించాలి

బీసీ సామాజికవర్గంలో బలమైన మున్నూరు కాపులకు ప్రాధాన్యత కల్పించాలని ఏఐసీసీ సభ్యుడు, బీసీనేత డా.కొనగాల మహేష్ కోరారు. బీసీ గళం బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఎటువంటి ప్రాధాన్యత దక్కని తమ మున్నూరుకాపులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ మేరకు అధిష్టానం తమ అభిమాతానికి పెద్దపీట వేస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## అనర్హత వేటు పిటిషన్ విచారణ వాయిదా



న్యూ ఢిల్లీ పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరమని వ్యాఖ్యానించారు. మీరు నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలని అన్నారు. రీజనబుల్ టైమ్ అంటే ప్రస్తుత అసెంబ్లీ కాల పరిమితి ముగిసేంతవరకా? అని ప్రశ్నించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. మార్చి 22లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25కి వాయిదా వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం ఈ పిటిషన్ ను విచారించింది.

## ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం.. విద్యార్థుల కోసం హెల్ప్ లైన్ నెంబర్

హైదరాబాద్, మార్చి 04: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసింది. మొదటి సంవత్సరం పరీక్షలు.. రేపటి నుంచి అంటే.. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. వీరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు1,532 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది.మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది.

### పరీక్షల వేళ.. విద్యార్థుల కోసం బోర్డు కీలక నిర్ణయాలు..

ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.పరీక్షకు ఒక రోజు ముందు కేంద్రాన్ని పరిశీలిస్తే అన్ని విధాలా మంచిది.ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళ్తుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు.ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు.

## తేల్చి చెప్పేశారు.. ఆదివారం ఆఖరు..

**- ఆ లోపు అనుమతి లేని హోర్డింగ్‌లు తొలగించకుంటే మేమే తీసేస్తాం**

**- యాడ్ ఏజెన్సీల ప్రతినిధులతో రంగనాథ్**

హైదరాబాద్ సిటీ: అనుమతులు లేని హోర్డింగ్‌లను తొలగించేందుకు ఆదివారం వరకు గడువు ఇస్తున్నట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. నిర్ణీత గడువులోపు స్వయంగా తొలగించుకోవాలని, లేనిపక్షంలో తామే తొలగిస్తామని స్పష్టం చేశారు. సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో యాడ్ ఏజెన్సీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ రెండు నెలల్లో మునిసిపల్ కమిషనర్లు పలుమార్లు సమావేశమై చెప్పినా మీరు పట్టించుకోలేదని, అందుకు హైడ్రా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వివరించారు.ప్రభుత్వం కొత్త విధానం రూపొందిస్తున్న దృష్ట్యా.. రెన్యూవల్స్ నిలిచిపోయాయని, తాము రుసుము చెల్లించలేక పోయామని యాడ్ ఏజెన్సీ ప్రతినిధులు రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన.. రుసుము చెల్లించే హోర్డింగ్‌లను సర్కారు కొత్త పాలసీ ప్రకటించే వరకు తొలగించబోమన్నారు. హోర్డింగ్‌ల అనుమతుల ద్వారా ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆదాయం రావాల్సి ఉండగా, రూ.20-30 కోట్లు మాత్రమే వస్తోందన్నారు.

## నర్సింగ్ కౌన్సిల్.. పైసా వసూల్

**-లెక్కలు చెప్పకుండా నిధుల దోపిడీ**

**-పదేళ్లుగా ఉన్నతాధికారుల ఇష్టారాజ్యం**

హైదరాబాద్, మార్చి 3 : తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ అనేక అక్రమాలకు నిలయంగా మారింది. ప్రైవేటు నర్సింగ్ కాలేజీల నుంచి పెద్దమొత్తంలో పైసలు వసూలు చేయడం, నర్సుల ఐడెంటిటీ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్‌లో భారీగా డబ్బులు దండుకోవడం, పాలనా వ్యవహారాల్లో అందినకాడికి నిధుల దోపిడీ.. ఇలా కౌన్సిల్‌లో అధికారుల అవినీతి అడ్డూ అదుపూ లేకుండా సాగుతోంది. రాష్ట్రంలో నర్సింగ్ విద్య భ్రష్టు పట్టడానికి నర్సింగ్ కౌన్సిల్ పరోక్షంగా కారణమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో కొత్త నర్సింగ్ కాలేజీకి అనుమతులు వచ్చిన తర్వాత అధికారులు వరుసగా నాలుగేళ్లపాటు తనిఖీలు చేస్తారు. ఆ తర్వాత నాలుగేళ్లకోసారి తనిఖీలుంటాయి. తనిఖీలకు నర్సింగ్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యులు, హెల్త్ వర్సిటీ నుంచి డాక్టర్లు వస్తారు. రెండుసార్లు తనిఖీలు చేసిన తర్వాత అడ్మిషన్లు ఇస్తారు. ఇక తనిఖీలకు వచ్చే వారిని కొత్త అల్లుడిలా చూసుకుంటామని ప్రైవేటు నర్సింగ్ కాలేజీలు చెబుతున్నాయి. వారికి హోటల్ రూమ్, భోజనం, కారు, ఖరీదైన వస్త్రాలతో పాటు పెద్దమొత్తంలో నగదు ఇస్తామని వెల్లడిస్తున్నాయి. అలా అయితేనే తమకు అనుకూలంగా రిపోర్టులు వెళతాయని.. ఇలా ఏటా రూ.లక్షల్లో సమర్పించుకోవాల్సి వస్తోందని అంటున్నాయి.

## సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం..

హైదరాబాద్, మార్చి 04: ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు ఆమెను హోలిస్టిక్ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం సింగర్ కల్పనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. నిజాంపేటలోని వర్టెక్స్ ప్రివిలేజ్‌లో ప్రసాద్ అనే వ్యక్తితో కలిసి కల్పన నివసిస్తున్నారు. ఈ క్రమంలో.. వ్యక్తిగత కారణాలతో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులకు సమాచారం అందించగా.. వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కల్పనను స్థానిక ప్రైవేట్ హోలిస్టిక్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. కల్పన స్పృహలోకి రావడంతో.. పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. అయితే, కల్పన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెప్పారు.

# దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసే మోడీ విధానాలు

**- ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు**




**అక్షర విజేత ఖమ్మం ః-**

నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సుందరయ్య భవన్ లో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు. పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు. భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతలగా ఉంటుందని మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు ఎం ఏ జబ్బర్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఎస్.కె మీరా సాహిబ్, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఎస్.కె నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు

## లింగ వివక్షత లేని నవసమాజం కోసం పోరాడుదాం.

**-మోడీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.**

**-ఒంటికొమ్ము సంతోషిమాత పిఒడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి.**




**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి**

లింగ వివక్షత లేని నవసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషి మాతా పిలుపునిచ్చారు. మార్చి ఒకటి నుండి 8 వరకు అన్ని ప్రాంతాలలో శ్రామిక మహిళా దినోత్సవం జరపాలని పిఓడబ్ల్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు కుడకుడ లో కామ్రేడ్ ఐతరాజు పద్మ అధ్యక్షతన మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఒంటికొమ్ము సంతోషి మాత మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని, పసిపాపల నుండి పండు ముసలి వరకు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. ఈ విధానం సమాజంలో మహిళలపై పెరుగుతున్న అణచివేతకు చిహ్నం అని అన్నారు. మతోన్మాద పాలకవర్గాలు అవలంబిస్తున్న పెట్టుబడిదారీ విధానాల వలన మహిళలపై దాడులు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. భారత పెట్టుబడిదారీ వర్గం మహిళను ఒక సరుకును చేసి అంగట్లో బొమ్మలాగా ఆడిస్తున్నారని అన్నారు. భారత పెట్టుబడిదారీ వర్గం తన వస్తు ఉత్పత్తిని అమ్ముకొనుట కోసం మహిళలల తో అర్ధనగ్న ఫోటోలు ఇప్పిస్తున్నారని, వారి వ్యాపారాలు పెద్ద ఎత్తున కొనసాగే విధంగా మహిళలతో ప్రకటనలు ఇప్పిస్తున్నారని ఆవేదన చెందారు. టీవి, సినిమా రంగాలను సాంస్కృతికపరంగా ఉపయోగించుకుంటూ, మహిళలను కించపరిచే విధంగా చేస్తున్నారని అన్నారు. ఇకపోతే గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో శ్రామిక మహిళలను శ్రమ దోపిడి తో పాటు, లైంగిక దోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రమ విలువను గౌరవించే వారందరూ శ్రామిక వర్గ మహిళా పోరాటాలకు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, ఉత్తరాది మీనాక్షి, రాధ, రహమతి తదితరులు పాల్గొన్నారు.

## ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షులుగా బానోతు వెంకన్న నియామకం.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**



ములుగుజిల్లా అంతర్జాతీయ మాన వ హక్కుల కమిషన్ అధ్యక్షులుగా బానోత్ వెంకన్న నియామకం అయ్యారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం, గాంధీనగర్ గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నను జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు షేక్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, మానవ హక్కులకు ఎటువంటి భంగం కలగాకుండా తోడ్పడుతానని, మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ గొప్ప అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ కి కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లా పూర్తిస్థాయి కమిటీని నియమించిన తర్వాత మన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని వెంకన్న అన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**అక్షరవిజేత,టేక్మాల్ :**

విద్యార్థిని విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా రాణించాలనే ఉద్దేశ్యంతో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి సుజాత అన్నారు. మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి సుజాత , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వప్న మాట్లాడుతూ..తరగతి గదిలో ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను స్వయంగా విద్యార్థులు తెలుసుకుంటారని బోధన అనుభవం అనేది విద్యార్థులకు ప్రాథమిక తరగతులలోనే కలగాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల అంకితభావం ఏర్పడాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సుజాత తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గా అఖిల ,జిల్లా విద్యాధికారి గా ప్రణీత్, మండల విద్యాధికారి గా హర్షిత, ప్రధానోపాధ్యాయురాలు గా స్పందన, ఉపాధ్యాయులుగా స్రవంతి,అనురాధ,సింధూజ, దుర్గాభవాని,పూజ,మానుష,హరిక,స్వప్న,అనసుజ,అక్షర,అభిలాష్ ,మోహన్ ,సుధాకర్,విఘ్నేష్,భాస్కర్,దుర్గా ప్రసాద్,రంజిత్ కుమార్,శ్రీనివాస్,శ్రీశాంత్,శివ,ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్ కొటంగారి యాదమ్మ, పాఠశాల పాద్యాయులు,లత,అశోక్,నాగరాణి,దశరథ్,కృష్ణ,మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మిర్చి మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**-మిర్చి కొనుగోళ్ల లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు**

**-మార్కెట్ లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం.**

**-మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు**

**అక్షర విజేత ఖమ్మం:**

నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు. నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్చి యార్డును కలియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు. గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు. తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్?కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు. మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు. రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# బౌద్ధ క్షేత్రాల నిర్వాహణ స్థానిక బౌద్ధ బిక్షువులకే అప్పజెప్పాలి..!!

**-బౌద్ధ గురువు బిక్కు సర్ధారఖిత ప్రభుత్వానికి డిమాండ్**

**అక్షర విజేత నేలకొండపల్లి**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం,భారతదేశం లో నేలకొండపల్లి లోని అతి పెద్ద బౌద్ధ స్తూపంని సందర్శించిన బౌద్ధ గురువు బిక్కు సర్దారఖిత సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మహాబోధి మహా విహార విముక్తి' ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి బౌద్ధ బిక్షులను బౌద్ధవులను ఏకం చేస్తున్న తమ ఉద్యమానికి ప్రజా సంఘాలు రాజ్యాంగ వాదులు మద్దతు తెలపాలని కోరుతూ.. మంగళవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని బౌద్ధ క్షేత్రాన్ని బౌద్ధ గురువులు బిక్కు సర్ధారఖిత, బిక్కు ప్రజ్ఞా నంద లు సందర్శించారు. ఈ సందర్భంగా బౌద్ధ గురువు బిక్కు సిద్ధారఖిత విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ.. ఈ దేశంలో రాజ్యాంగం అమలుకు ముందు బీహార్ టెంపుల్ మేనేజ్మెంట్ యాక్ట్ 1949 ద్వారా కమిటీ ఏర్పాటు చేస్తే నేడు ఆ కమిటీ బ్రాహ్మణుల చేతిలోకి వెళ్లిపోయిందని బుద్ధుని యొక్క క్షేత్రాలలో హిందు బ్రాహ్మణ మనువాదుల పెత్తనం ఏంటని ప్రశ్నించారు. పవిత్ర మైన బీహార్ బుద్ధ గయలో బ్రాహ్మణులు హిందు మతకర్మలు చేస్తూ బౌద్ధ మత విశ్వాసాలను తుంగలో తొక్కుతూ కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన మనుషుల యొక్క పిండ ప్రధానాలు బుద్ధ గయలో నిర్వహించటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఖండిస్తున్నామని తక్షణమే బ్రాహ్మణులను కమిటీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. బుద్ధ గయలో శాంతియుతం గా నిరసనలు తెలుపు తుంటే తీవ్ర నిర్భంధాలతో అక్కడి ప్రభుత్వం బౌద్ధ బిక్షువులను అణిచి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుద్ధగయలో బ్రాహ్మణులను కమిటీ నుండి తొలగించి బౌద్ధ బిక్షులతో మాత్రమే కమిటీ వేయాలని ఇది తమ యొక్క న్యాయబద్ధమైన పోరాటామని పేర్కొన్నారు. ఈ దేశంలో బౌద్ధ క్షేత్రాలు పరిరక్షించబడాలంటే వాటి యొక్క నిర్వహణ బాధ్యతలు స్థానిక బౌద్ధ బిక్షవులకు మాత్రమే అప్పచెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బౌద్ధ క్షేత్రాలకు సరైన మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాలని ఆరోపించారు. ప్రాచీన బౌద్ధ క్షేత్రాలు అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక అథారిటీని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. బౌద్ధ క్షేత్రాలను టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. పురావస్తు శాఖ బౌద్ధ క్షేత్రాలపై నిర్లక్ష్యాన్ని ఇప్పటికైనా విడాలని కోరారు. బౌద్ధ క్షేత్రాలను శివాలయాలుగా మార్చాలనే కుట్ర జరుగుతుందని ఈ చర్యను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సభ్యులు పగటి కత్తుల ఈదయ్య, తట్టుకోల వెంకటేశ్వర్లు, బొడ్డు బాబురావు, వంగూరి ఆనందరావు, మాదాసు వెంకన్న, ధుడ్డిల రవి తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ( ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ )

# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన





**-ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు.**

**-53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. తరగతి విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:**

సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని, పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోదించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# మంత్రి వస్తున్నాడని ప్రభుత్వ ఆసుపత్రిలో శంకర్ దాదా ఎంబిబిఎస్ సినిమా మాదిరి హంగామా.

**-ఎప్పుడు లేని విధంగా బెడ్లు ఏర్పాటు, ఆసుపత్రి ఆవరణం మొత్తం శుభ్రం.**

**-అందుబాటులో లేని అత్యవసర సేవలు.**

**-మూత్రశాలలు అందుబాటులో లేకపోవడంతో రోగుల ఇక్కట్లు.**

**-అందుబాటులో లేని బిపి, షుగరు, థైరాయిడ్ మాత్రలు.**

**-రోగులకు ఇవ్వకుండా కాలం చెల్లిన మందులను ఆసుపత్రిలో కాల్చివేసి చేతులు దులుపుకుంటున్న వైద్యులు.**



బిజెపి నాయకులు.



బి.ఎస్.పి నాయకులు రఘుపతి



కాలం చెల్లిన మందులను ఆసుపత్రిలో కాల్చివేస్తున్న దృశ్యాన్ని చూపిస్తున్న బిజెపి అధ్యక్షులు మహేందర్.



బీపీ పేషంట్ కుమార్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి పై స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇచ్చిన రిప్రజెంటేషన్ మేరకు ఆసుపత్రిలో డాక్టర్ల కొరత, సరైన స్టాఫ్ లేకపోవడం, ఆసుపత్రికి కావాల్సిన మౌలిక వసతులు, సదుపాయాల కల్పన గురించి, ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యంపై ఆరా తీయడానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. మంగళవారం ఉదయం వస్తున్నారని తెలిసి ఆసుపత్రిలో హడావిడి చేశారు. మామూలు సమయములలో ఆస్పత్రిలో ఎవరు డాక్టర్లే కనపడరు. అలాంటిది మంత్రి వస్తున్నారు అంటే మాత్రం పదుల సంఖ్యలో డాక్టర్లు, నర్సులు, ఇతర ఉద్యోగులు యూనిఫాంలో ప్రత్యక్షమయ్యారు. ఏడాదికి ఒక్కసారి కూడా ఆసుపత్రి ఆవరణాన్ని శుభ్రపరచని సిబ్బంది మంగళవారం ఆవరణం మొత్తం శుభ్రపరచారు. ఈ విషయంపై స్థానికులు ఆస్పత్రి సిబ్బంది మంత్రుల దగ్గర మెప్పు పొందడానికి మాత్రమే ఈ హడావిడి సృష్టించి తామేదో నిజాయితీగా పనిచేస్తున్నట్లు డ్రామాలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఉంది.**

**బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇక్కడ 100 పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మించి జిల్లాలోని ఆదర్శం ఆస్పత్రిగా తీర్చిదిద్దుతామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. కానీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న విధంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. వచ్చిన రోగులకు సరైన సదుపాయాలు లేక, వైద్యం అందక ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు కనీసం మూత్రశాలల సదుపాయం లేకపోవడంతో మూత్ర పరీక్షల నిమిత్తం వచ్చిన రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా డయాలసిస్ సెంటర్ కు మూత్రశాల లేకపోవడంతో అక్కడికి రెగ్యులర్ గా వచ్చే రోగులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆస్పత్రిలో ఉన్న ఏకైక మూత్రశాలకు ఆస్పత్రి సిబ్బంది తాళం వేసుకోవడం జరిగింది. మంత్రి వస్తున్నారని ఇప్పుడు మొత్తం శుభ్రపరిచి డాక్టర్లు, నర్సులు అధిక సంఖ్యలో డ్రెస్ కోడ్ తో కనిపించడం ఆశ్చర్యంగా ఉందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఆసుపత్రిని 100 పడకలతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అప్పటివరకు మా బిజెపి పోరాటం ఆగదని తెలిపారు. బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు నౌసు దాసు మాట్లాడుతూ ఇక్కడున్న సిబ్బంది, డాక్టర్లు పేద ప్రజలు ఎవరైనా వైద్య నిమిత్తం వచ్చినప్పుడు వారిని క్షుణ్ణంగా పరిశీలించి మందులు ఇవ్వవలసిన బాధ్యత వారిపై ఉన్నది కానీ ఇక్కడి డాక్టర్లు రోగులను పరిశీలించడంలో శ్రద్ధ చూపడం లేదని ఏదో ఒకటి రెండు మాత్రలు ఇచ్చి పంపిస్తున్నారని, సమయపాలన అసలే లేదన్నారు. డాక్టర్లుంటే మందులు ఉండవు, మందులుంటే డాక్టర్లు ఉండరు, పేరుకు పెద్ద ఆసుపత్రి అయినా ప్రైవేట్ ఆసుపత్రిలే దిక్కు ప్రభుత్వం ఇకనైనా చొరవ తీసుకొని 100 పడకల ఆసుపత్రిని నిర్మించకపోతే బిజెపి ఉద్యమం చేపడుతుందని డిమాండ్ చేశారు. బీఎస్పీ నాయకులు కొండ్రు రఘుపతి మాట్లాడుతూ ఆసుపత్రిలో నిరుపయోగంగా ఉన్న అంబులెన్స్ నాడు గుత్తా సుఖేందర్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు ఆసుపత్రికి ఇప్పియడం జరిగింది. 108 అంబులెన్స్ సేవలు వచ్చిన తర్వాత నిరుపయోగంగా చెత్త కుప్పలో చెత్త పేరుకొని

**ప్రభుత్వ ఆసుపత్రి పై అక్షర విజేత స్పెషల్ కథనం.**



ఉంది దీనిని అమ్మి వేసి ఆస్పత్రికి కావలసిన కనీసం బెంచీలు, కుర్చీలు కొనుక్కోవచ్చు కాబట్టి ఇక్కడ ఉన్న ఆసుపత్రి ఇంచార్జ్ నిర్ణయం తీసుకొని వెంటనే దీనిని అమ్మివేయాల్సిందిగా కోరుతున్నాం అన్నారు. ఆసుపత్రికి వచ్చిన బీపీ రోగి కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బీపీ, షుగర్ మాత్రలు లభించక ప్రైవేట్ షాపులలో కొనుగోలు చేస్తున్నాము. పేదలకు, మధ్యతరగతి వారికి నెలనెలా మందులు కొనుగోలు చేయాలి అంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే బిపి, షుగర్, థైరాయిడ్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అనేక మందులను రోగులకు ఇవ్వకుండా కాలం చెల్లిన మాత్రలను, మందులను ఆసుపత్రి ఆవరణంలో కాల్చివేసి వైద్యులు చేతులు దులుపుకుంటున్నారు ప్రభుత్వం ఈ విషయాలని పరిగణలోకి తీసుకొని పేద ప్రజలకు ఆసుపత్రి సేవలు అందేలా చూడాలని కోరారు.

## ఎం ఎల్ సి ఎన్నికల్లో బీజేపీ భారీ విజయాన్ని సాధించినందుకు స్వీట్ల పంపిణీ...

**-మండల అధ్యక్షుడు మల్రాజు రాంబాబు**



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:**

భారతీయ జనతా పార్టీ గత నెల 27వ తారీకు రోజున జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓటుతోనే భారీ విజయాన్ని అందించిన సందర్భంగా రెబ్బెన హైస్కూల్ ఉపాధ్యాయులతో కలిసి వారికి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మల్రాజు రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తో పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ చౌదరి, దీకొండ సంజీవ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ పసుపులేటి మల్లేష్ నాయకులు రాజిరెడ్డి, సచిన్ జైస్వాల్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం పట్ల బీజేపీ సంబురాలు



**అక్షరవిజేత,టేక్మాల్ :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థి మల్క కోమరయ్య విజయం పట్ల భారతీయ జనతా పార్టీ టేక్మాల్ మండల నాయకులు స్థానిక చౌరస్తా నుండి టేక్మాల్ పట్టణంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కోమరయ్య గారిని గెలిపించినందుకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. చట్టసభలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాఠాలే కాదు గుణపాఠం కూడా నేర్పుతారని ఈ ఎన్నికలు నిరూపించాయని అన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు మల్క కోమరయ్య చట్టసభల్లో తన కంఠాన్ని వినిపిస్తారని తెలిపారు. ఈ ప్రభుత్వంపై అన్ని వర్గాల ఆశలు సన్నగిల్లాయని అన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా ప్రజలు బీజేపీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయికోటి శామయ్య,ఏల్లుపెట రాజు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్దిరాములు, ఉపాధ్యాక్షులు వడ్డె రాములు,ఆంబయ్య, కోశాధికారి దుర్గాప్రసాద్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యాక్షులు మోహన్, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి,పచ్చిస్ ప్రభారిలు శంకర్,బాలరాజ్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్,వినోద్ కుమార్,సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల గ్రామాన్ని విలీనం చేయొద్దు.

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి మండలం చిట్యాల గ్రామాన్ని వనపర్తి మునిసిపాలిటీలో విలీనం చేయకూడదని కోరుతూ మంగళవారం గ్రామ నాయకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి వినతిపత్రాన్ని సమర్పించారు.

అందుకు సనుకులంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామసభ నిర్వహించి గ్రామస్తుల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి సూచించినట్లు వారు పేర్కొన్నారు.

## ఐకమత్యమే మహా బలం : పల్లా కొండలరావు.


**-ఘనంగా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం.**



**అక్షర విజేత బోనకల్:**

జర్నలిస్ట్ లందరు ఐకమత్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ పల్లా కొండలరావు పేర్కొన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొదటి ప్రెస్ క్లబ్-1 విజయవంతంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకుని రెండవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సమయంలో మంగళవారం ప్రెస్ క్లబ్-1 అధ్యక్షులు దేగల వేలాద్రి అధ్యక్షతన మొదటి వార్షికోత్సవ వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొండలరావు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు కేకును కట్ చేసి విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం మొదటిసారి ప్రారంభించి విజయవంతంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా దిగ్విజయంగా సంవత్సరకాలం పూర్తిచేసి, సభ్యులందరు ఐక్యమత్యంతో ముందుకు నడవడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ మరింత ప్రజాదారణ పొందాలని కొండలరావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మందా సత్యానందం,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్,సహాయ కార్యదర్శి యంగల గౌతం,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, ప్రెస్ క్లబ్ సభ్యులు మాగి ముఖేష్, నాగటి రాజశేఖర్,కొణతాలపల్లి నాగేశ్వరావు,సుగ్గల బ్రహ్మం,తగరం రమేష్,దారెల్లి రాకేష్ తదితరులు హాజరయ్యారు.

**మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..**



**అక్షర విజేత నేలకొండపల్లి**

భద్రాద్రి కోత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం కోత్త లింగాల క్రాస్ రోడ్డు వద్ద మాజీ మంత్రి వర్యులు, పాలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని,పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికురి నాగరాజు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు...

## బోడెపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రదర్శన సదస్సు









**అక్షర విజేత ఖమ్మం:**

స్థానిక ఖమ్మం మంచి కంటే మీటింగ్ హాల్ లోని మంగళవారం నాడు బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ మహిళలకు మంగళవారం ఉదయం స్థానిక మంచికంటి హాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ప్రదర్శన మరియు సదస్సు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బివికె ట్రస్ట్ జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు, ఇన్స్టక్టర్ పి ప్రమీల మాట్లాడుతూ నేడు మహిళలు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆసరాగా మా బివికె ట్రస్ట్ నుండి ఉచిత టైలరింగ్ మరియు ఇతర శిక్షణలు ఇప్పించి మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ధ్యేయమని అన్నారు.. అదే విధంగా మహిళలు ఎదుర్కొంటున్న ఆర్థిక రాజకీయ సామాజిక సమస్యలపై గళం ఎత్తి నినదించాలని ప్రతి సమస్యపై ప్రతిఘటన అవసరం వుందని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత గోవిందరావు రిటైర్డ్ అధ్యాపకులు వహించారు.. ఈ కార్యక్రమంలో పి ఝాన్సీకుమారి, జి శ్రీదేవి, విజయలక్ష్మి, సామినేని నాగేశ్వరరావు, శ్రావణి, మణి, అంజని, షాహిదా,రజని, కవిత , శిరీష ,వెంకట్రావు,మరియు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ముందుగానే మహిళలకు గేమ్స్ నిర్వహించటం జరిగింది..

## అక్రమ ఇండ్ల పట్టాలను రద్దు చెయ్యాల్సిందే.

**-నర్సింగ్ రావు కుమారుడు ఆనందరావుపై చర్యలు తీసుకోవాలి.**

**-బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బొట్టు రమేష్.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ప్రభుత్వానికి అమ్మిన భూమిని మళ్లీ అన్ని సొమ్ము చేసుకుంటున్న నర్సింగ్ రావు కుమారుడు ఆనందరావుపై చర్యలు తీసుకోవాలి అని బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బొట్టు రమేష్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం లోయపల్లి గ్రామంలో 34, 35 సర్వే నెంబర్ లలో ఉన్న 5 ఎకరాల 18 గుంటల భూమి 1979, 1980 సంవత్సరంలో ప్రభుత్వం నరసింగ్ రావు తండ్రి కిషన్ రావు దగ్గర భూమిని కొనుగోలు చేసింది. ఈ భూమి 1985 సంవత్సరంలో పేదలకు ఒక్కొక్కరికి 1 గుంట చొప్పున భూమిని కేటాయించి, ఈ భూమిలో పేదలకు ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసి కట్టించారు. అయితే 2024 లో 34, 35 సర్వే నెంబర్ నర్సింగ్ రావు పేరు మీద ధరణిలో వస్తున్నందున నర్సింగ్ రావు కుమారుడు ఆనందరావు ప్రభుత్వ అధికారిలైన ఎంఆర్ఓతో కుమ్మక్కై 34, 35 సర్వే నెంబర్ భూమిని తన పేరు మీద ఆన్ లైన్ లో ఎక్కించుకొని మీ ఇళ్లు ఇంటి జాగాలను పట్టాలు చేస్తామంటూ కొందరు బ్రోకర్లతో కలిసి అక్రమ ఇండ్ల పట్టాలు చేయించడం జరిగింది. ఒక్కరికి 1 గుంట ఉంటే ఒక్కరికి 3 గుంటలు, ఒక్కరికి 5 గుంటలు అక్రమ ఇండ్ల పట్టాలు చేసినారు. తద్వారా ఈ యొక్క ఇండ్ల పట్టా పాసుబుక్ లు బ్యాంకులో పెట్టి లోన్స్ తీసుకుంటున్నారు కాబ్బటి ఈ అక్రమ పట్టాలు రద్దు చేసి దళారులపైన పట్టా దారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకోని ప్రజలకు న్యాయం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బొట్టు రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

ములుగు బిట్స్ విద్యార్థినికి విశ్వ కళాంజలి అవార్డు

## విద్యార్థినికి అవార్డు అందజేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కె రజనీకాంత్.




**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ విద్యార్థినికి విశ్వ కళాంజలి అవార్డు పొందడం జరిగింది.బిట్స్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న పి. సాన్విత కు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారు విశ్వ కళాంజలి అవార్డు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్**

**-సీతారామతో గోదావరి కృష్ణా జలాలు అనుసంధానం**

**-వైరా ప్రాజెక్టులోకి గోదావరి జలాలు**

**-సస్యశ్యామలం కానున్న సాగర్ ఆయకట్టు ప్రాంతాలు**



**అక్షర విజేత ఖమ్మం:**

సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాక అభివృద్ధి చేయటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయడం జరిగిందని దీంతో సాగర్ ఆయకట్ట పరిధిలో రైతులు కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. గోదావరి నది కృష్ణా నదీ జలాల అనుసందానం కోసం ఎంతో మంది రైతులు తమ విలువైన భూములను వదులుకొని ప్రభుత్వానికి సహకరించినందుకు ఆ కాలువలో నీరు రావటం, అదే రోజు భూముల రైతుల ఖాతాల్లోకి డబ్బులు రావడం శుభసూచికమని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం చాకచక్యంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అతి తొందరగా రైతాంగానికి సాగునీరు అందించడంలో, అదే రోజు భూనిర్వాసితులకు డబ్బులు వారి ఖాతాలలో జమ చేసేందకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్ కి ఖమ్మం జిల్లా రైతాంగం తరపున, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.దాదాపు మూడు నియోజక వర్గాల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు , జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్,స్సీ సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలికూరి నాగరాజు,గుడిపూడి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మండలంలో క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్








**అక్షర విజేత వైరా :**

వేసవిలో వడ గాల్పుల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఉపాధి హామీ కార్మికులకు సూచించారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పని వేళలో మార్పులు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల కంటే వ్యక్తిత్వమే గొప్పదని నిరూపించిన ఆదర్శవ్యక్తి రెడ్డి వెంకట్ రెడ్డి







## -రాం రెడ్డి వెంకట్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**అక్షర విజేత కామేపల్లి :**

రాజకీయాల కంటే వ్యక్తిత్వ విలువలు ను గౌరవించే వ్యక్తి, నిక్కచ్చితమైన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం, నేటి రాజకీయాలకుదివంగత నేత రా%శీ% రెడ్డి వెంకట్ రెడ్డి ఆదర్శ వ్యక్తి అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు ఈరోజు కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో దివంగత నేత మాజీ మంత్రివర్యులు రా%శీ% రెడ్డి వెంకట్ రెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు పలువురు నేతలు వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు రాజకీయాలు ఎంతో కల్మషం అయినప్పటికీ రాజకీయాలు శాశ్వతం కాదు వ్యక్తిత్వ విలువలే ప్రధానమని నిరూపించడం వలన ఇప్పటికీ ప్రతి తండాలో ప్రతి హరిజనవాడలో, ప్రతి గుండెలో చిరస్థాయిగా రాంరెడ్డి వెంకట్ రెడ్డి నిలిచిపోయారని, తెలిపారు. కన్నతల్లికి కష్టమొచ్చినా ఓర్చుకుంటాను గాని కార్యకర్తలకు కష్టం వస్తే సహించను అనేవారని, మాటలతో కాకుండా చేతలతో, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ కార్యకర్తలను, వెన్నంటి కాపాడుకున్న మహా వ్యక్తి అని, తన జీవితకాలంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని వీడిపోని గుండె ధైర్యం గల వ్యక్తి రాంరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, నాయకులు తోటకూరి శివయ్య, నల్లమోతు లక్ష్మయ్య గుజ్జర్లపూడి రాంబాబు, రా%శీ% రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ధరావత్ అనురాధ,కోటి, దొడ్డ వేణు, బట్టు నాగ బానోతు లాల, సిరిపురపు రవి, వీరస్వామి, మాలోత్ ప్రేమ్ కుమార్ పందుల రామ్మూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో బిజెపి సంబరాలు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య గెలుపుతో మల్యాల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంగడి బజార్లో బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు.మండల యాదవ సంఘానికి ఫంక్షన్ హాల్ కు ఎంపీ ల్యాండ్ నుండి మంజూరైన 5 లక్షల రూ ప్రొసీడింగ్ పత్రాలను మండల యాదవ కుల సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి యాదవ్,బోట్ల ప్రసాద్,సంఘని రవి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంఘ శ్రీనివాస్, తడక హనుమంతు,మల్లేశం యాదవ్,కటకం లత, అవుదుర్తి రమ,మైపాల్,బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# యునోస్కో గుర్తింపు పొందిన రామప్పకు విదేశీ పర్యాటకులు రాక.





## -ప్రసాద్ స్కీమ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.
## -ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి రానున్న రోజులలో విదేశీ పర్యటకులు పెద్ద ఎత్తున రానున్నారని, ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.

మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని రామప్ప లో ప్రసాద్ స్కీమ్ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల తొ కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న మే రెండో తేదీన ప్రపంచ సుందరి పోటీలు జరుగుతున్న నేపథ్యంలో పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు పోటీ హైదరాబాద్ కు రానున్న సందర్భంలో జిల్లాలోని పర్యాటక స్థలాలను పర్యటించే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రసాద్ స్కిం ద్వారా చేపట్టిన పనులను ఏప్రిల్ 20 వ తేది లోపు పూర్తి చేయాలని, రామప్ప పరిసర ప్రాంతాన్ని సుందరికరించి గ్రీనరీ పెంచాలని అధికారులకు సూచించారు. కాకతీయ కట్టడాలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి విదేశీ పర్యటకులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో మొదటిసారిగా ప్రపంచ సుందరి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా దేశాల సుందరి మనలను పర్యాటక ప్రాంతాలకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ దేవరాజ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పర్యాటక అభివృద్ధి సంస్థ డి ధనరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్, ఎంపీడీవో రాజు, తహసిల్దార్ గిరిబాబు, ఎంపీఓ, విష్ణువర్ధన్ సైట్ ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు.

- విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి.
- ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.
- పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు.
- పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు.

-సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**



ఈ నెల 05 వ తేది నుండి 25 వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు సంభందించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్ద న్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా సమయంకు ముందస్తుగా ఇంటి నుండి బయలుదేరాలని కంగారుగా వెళ్ళవద్దని, రోడ్డు పై ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తరలించే వాహనాలు మంచి కండీషన్ లో ఉంచుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందు తనిఖీలు నిర్వహించే సిబ్బందికి సహకరించాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తమ వెంట తెచ్చుకోవద్దు అని తెలిపినారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని, అవకతవకలకు పాల్పడవదద్దు అని కోరారు. ప్రతిఒక్కరూ బాగా రాయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుభాకాంక్షలు తెలిపినారు.

# పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి.
# జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి., అధికారులతో సమావేశమై, రంజాన్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు,గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటు లో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖకి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్త కుండా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సూచించారు.రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేయాలని, రంజాన్ హెూలీ, ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రంజాన్ పండుగ రోజు ములుగు ఈద్గాలో దాదాపు 5 వేల మంది ప్రార్థనలో హాజరు అవు తారని, అలాగే అన్ని మండల కేంద్రము లలోని ఈద్గాలలోఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సి హెచ్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు మిర్టీ రహమతుల్లా బేగ్, హాజీ అబ్దుల్లాహ్ బిన్ ఆహ్మమద్ సయాద్ షకిల్, రియాజ్ మిర్జ, ఖుతుబద్దిన్, అబ్బుల్ రబ్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట మండలంలోని కాసరబాద లో గల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు జిల్లా విద్యాధికారిగా వీర గోపీచంద్, మండల విద్యాధికారిగా కంచోజు భానుప్రియ, ప్రధానోపాధ్యాయులుగా వీర చందు. పలువురు ప్రజా ప్రతినిధులుగా బాధ్యతలు నిర్వర్తించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చర్లపల్లి వెంకటయ్య మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి టెంటు దాతలు కోల సురేష్ మరియు మైక్ సెట్ దాతలు దుండిగాల నరేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు

# జీవితంపై విరక్తి చెంది యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య

అక్షర విజేత కొండపాక



అనారోగ్య సమస్యలతో పాటు భార్య కాపురానికి రాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండపాక మండలం దుద్దెడ పంచాయతీ పరిధిలోని సేలంపు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది . త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ అందించిన వివరాల ప్రకారం సేలంపు గ్రామానికి చెందిన చిలుముల రమేష్ (35) ప్లంబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. అలాగే భార్య కాపురానికి రాకపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు. కలత చెందిన ఆయన జీవితంపై విరక్తి చెందిన ఆయన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్టు ఆయనను వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి.



అక్షర విజేత వీపనగండ్ల:

సిపిఎం గోపల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ సమస్య ఉన్నాయి.గ్రామానికి ఒక్క బస్సు మాత్రమే వస్తుంది. మండల కేంద్రానికి ఉదయం వివిధ పనుల కోసం వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. గ్రామానికి అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలలో ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు, ఇప్పటికి 40% రైతులకు రుణమాఫీ చేశారని, రైతు భరోసా మూడు ఎకరాలు ఉన్న రైతులకు తప్ప ఇంకా చాలామంది రైతులకు రైతు భరోసా అందలేదు అన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు ఊసే లేదు, ప్రతి మహిళకు 2500 రూపాయలు చేయడం లేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, రాముడు, రంగస్వామి గౌడ్, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు

# మహిళ సాధికారతతోనే సమగ్ర అభివృద్ధి.

## -వి రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి మహిళా సాధికారతతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు మంగళవారం వనపర్తి లోని ఎస్వీఎంఆర్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాజ్యాంగం కల్పించిన హక్కులను చట్టాలను వినియోగించుకొని మహిళలు అన్ని రంగాలలో అత్యున్నతమైన స్థానంలో ఉండాలని కోరారు బాల్యవివాహాలు చేసి మహిళల అభివృద్ధికి భంగం కలిగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు బాలికలకు మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయ సేవలు అందిస్తుంది అని తెలియజేశారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం ఫోక్సో యాక్ట్ బాల కార్మికుల చట్టం మోటారు వెహికల్ చట్టం గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాలు కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది చాంద్ పాషా కల్పన గారు పాల్గొన్నారు

# టీబి 100 రోజుల నివారణ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది విధిగా పాల్గొనాలి డాక్టర్ రాజశేఖర్

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ,టీ బి 100 రోజుల నివారణ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.మధుమేహ, టీబి 100 రోజుల కార్యక్రమంలో మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఆయుష్ వైద్యులు, ఏఎన్ఎం ఆసుపత్రి సిబ్బంది సకాలంలో ఆయా గ్రామాలలో పాల్గొని ప్రజలకు వివరించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు నెలవారి లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఎన్ సి డి స్క్రీనింగ్, ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు హేమ వర్ధన్,శ్వేత,కరుణా శ్రీ, కళమ్మ, విజయకుమారి సూపర్వైజర్స్, ఏఎన్ఎం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభ






## -మిర్చి ధర పతనం- పరిష్కారం మార్గంపై సెమినార్

## -రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ అందరితో కలిసి పని చేస్తుంది

అక్షర విజేత ఖమ్మం :

ఖమ్మం, జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన మిర్చి ధర పతనం - పరిష్కార మార్గం పై సెమినార్ కు హాజరైన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమిర్చి ఎకరానికి రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని రైతు అంటున్నారు. 4 రూపాయలు వస్తాయని ఆశతో నష్టాలు వస్తున్న రైతులు మిర్చి వేస్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్ గురుంచి రైతులకు తెలియదు.ట్రాంప్ వల్ల దేశం గురుంచే మాట్లాడుతాడు అది మనం కాదనలేం.మరి ఇక్కడ ఉన్న ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి.ప్రపంచ మార్కెట్ లో ఏమి జరుగుతుందో రైతులకు తెలియదు.రైతులను చైతన్య పరిచే బాధ్యత రైతు సంఘాల మీద ఉంది.50%పైగా మిర్చిని రైతులు పండిస్తున్నారు.టెక్నాలజీని ఉపయోగించుకొని పంటలు పండించాలని ఇప్పటికీ రైతులకు తెలియదు.రైతులను ఎడ్యుకేట్ చేయాల్సిన బాధ్యత మన పై ఉంది.మార్కెట్లో రైతుల పంట దళారుల పాలవుతుంది.కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 10వేల రూపాయలు పెట్టుబడి సహాయం అందించారు.అది రైతులకు ఎంతో కొంత ప్రయోజనం చేకూరింది.అది పూర్తి పరిష్కారమని మేము చెప్పటం లేదు.భవిష్యత్తులో పార్టీలు రాజకీయాలకతీతంగా రైతుల ప్రయోజనలు కాపాడటం కోసం ఐక్యంగా పోరాటం చేయాలి.రైతుల కోసం బీఆర్ఎస్ అందరితో కలిసి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బాణోత్ చంద్రావతి,వ్యవసాయ శాస్త్రవేత్త శరత్ బాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, దొండపాటి రమేష్, ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు గుర్రం అచయ్య, కొండపర్తి గోవిందరావు, ఎస్కేయూ జాతీయ నాయకులు నల్లమల్ల వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.





# పోటీ ప్రపంచంలో మహిళలు ఎదగాలని.





## -సువెన్ పార్మా కంపెనీ వారి సహకారంతో పది లక్షల నిధులతో ప్రహరీ గోడ..

## -రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు హాస్టల్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన..

## -చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుండాలి..

## -బాలికల హాస్టల్ విద్యార్ధులతో ముఖాముఖి నిర్వహించిన రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి..

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

పోటీ ప్రపంచంలో మహిళలు ఎదగాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ, టిపిసిసి సభ్యులు కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని షెడ్యూల్ బాలికల సంక్షేమ హాస్టల్ లో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సువెన్ పార్మా కంపెనీ వారి సహకారంతో అభివృద్ధి పనుల క్రింద సియస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చెపట్టనున్న హాస్టల్ ప్రహరీగోడ నిర్మాణానికి ముఖ్యఅతిదులుగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వేణారెడ్డి, సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు లు శంకుస్థాపన చేశారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో ముఖముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకోని విద్య గురించి వివరించి, నాయకత్వం పక్కన పెట్టి కొద్దిసేపు ఉపాధ్యాయునిగా కొనసాగి విద్యార్థులకు చదువు గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు నేటి పోటీ ప్రపంచంలో ఎదగాలి అంటే మహిళలు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలనీ తెలిపారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సువెన్ ఫార్మా సామాజిక బాధ్యత లో భాగంగా



ప్రజలకు ఉచితంగా సురక్షిత తాగునీరు, వైద్య ఆరోగ్య శిబిరాలు, ఉచితంగా మందుల పంపిణీ, విద్యార్థులలో ఫార్మా రంగం పట్ల ఆసక్తి పెంపొందించుటకు గాను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, విద్యార్థులకు స్కాలర్షిప్లు, పలు పాఠశాలలకు స్టేషనరీ అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డి ఎస్ సి డి ఓ లత, ఏ ఎస్ డి ఓ ఇందిర హెచ్ డబ్ల్యు ఓ వాణి జ్యోత్స్న హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, పివి రమణ, ఎంవి రమణ, ఫెసిలిటీస్ మేనేజర్ జీవన్ నాయక్, కృష్ణ కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి కోట గోపి, మహబూబ నిర్మల శ్రీదేవి భాస్కర్ ఉస్మాన్ వరప్రసాద్ ఉప్పలయ్య ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కక్కిరేణి శ్రీనివాస్, అంజద్ అలీ, బైరు శైలేందర్, రహీం, ఆయుఖాన్, పోల గాని బాలు, కుంభం రాజేందర్, సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం మండల తహసీల్దార్ వరలక్ష్మి

అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ ల అవగాహన గురించి గోడ పత్రిక మండల తహసిల్దార్ వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ పిల్లలకు బాల్యవిహాలు చేయరాదని, ఒకవేళ బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులకు, ప్రోత్సహించిన వారికి బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో బాలలకు సంబంధించిన ఎలాంటి సమస్యలకైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,112,100 కు సమాచారాన్ని ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిపి యు సిబ్బంది ఎం నరేందర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# మున్నేరు నది తీరం అభివృద్ధి కి మార్గం


## -అభివృద్ధికి చిరునామా భట్టి విక్రమార్క

అక్షర విజేత ముదిగొండ:

15 సంవత్సరాల క్రితం మన ప్రజా నాయకుడు మధిరశాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , మున్నేరు నది ప్రక్కన రాళ్ల మధ్య, ముళ్ళకంపలు, పొదలను దాటి, కాలిబాట కూడా లేని మార్గంలో పండ్రేగిపల్లి నుండి పెద్దమండవ వరకు నడుస్తూ ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులను తెలుసుకుంటు మున్నేరు నది ఒడ్డున సాగిన పాదయాత్ర. ఆ మార్గం గుండా వెళ్లడమే ఒక సవాలుగా ఉండేది. కానీ, అభివృద్ధి పట్ల గల సంకల్పం, ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాలనే దృఢచిత్తం ఆ రోజు ఒక గొప్ప నిర్ణయంగా మారింది.ఆ సంకల్పమే నేడు కార్యరూపం దాల్చి, మున్నేరు నదికి ఇరువైపులా పండ్రేగిపల్లి నుండి మల్కాపురం వరకు, గాంధీనగర్ నుండి పోలంపల్లి వరకు బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టేలా మారింది. భట్టి విక్రమార్క నాయకత్వంలో ఈ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరవడం, పనులు వేగంగా సాగుతూ, ముఖ్యంగా పండ్రేగిపల్లి నుండి మల్కాపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేసినట్టైంది, గాంధీనగర్ టు పోలంపల్లి వరకు రాబోయే 4 నెలల్లో బిటీ రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది.ఈ రోడ్డు నిర్మాణం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానం మెరుగుపడుతుంది. ప్రజల రాకపోకలు



సులభతరం అవుతాయి. విద్య, వైద్యం, వ్యాపారం రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడతాయి. ఒకప్పుడు కష్టసాధ్యమైన ప్రయాణ మార్గం, వర్షం వస్తే నానా ఇబ్బందులు పడుతూ, సైకిల్ మోటార్ మీద వెళుతూ కింద పడిన భయంకరమైన రోజులను రూపుమాపుతూ, నేడు సౌకర్యవంతమైన రహదారిగా మార్చి, అభివృద్ధికి మార్గదర్శకంగా ఈ బాటలు నిలుస్తున్నాయి.ఈ గొప్ప అభివృద్ధి యజ్ఞంలో ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసిన భట్టి విక్రమార్క కి




ముదిగొండ మరియు చింతకాని మండల ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి, మరెన్నో గ్రామాల నవనిర్మాణానికి కారణం కావాలని మనసారా ఆకాంక్షిస్తున్నాం. భట్టి విక్రమార్క గారు అభివృద్ధికి చిరునామా %-% కృతజ్ఞతలతోలి , ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారు.!

# విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి.





## -ఇంటర్మిడియేట్ విద్యార్థినీలు మంచిగా పరీక్షలు రాయాలి.
## -పదవతరగతి విద్యార్థినిల పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి.
## -ఐలాపురం లోని చివ్వేంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన
## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌లి

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం ఐలాపురంలోని చివ్వేంల ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ కళాశాల, పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గదిని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థినిలకు భోజనం వడ్డించాలని సిబ్బంది కి సూచించారు. స్టాఫ్ హాజరు పట్టికని పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

ఇంటర్మీడేయేట్ విద్యార్థినిలతో మాట్లాడుతూ బుధవారం నుండి జరగబోయే వార్షిక పరీక్షలలో భయపడకుండా బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. మెను ప్రకారం భోజనం వడ్డీస్తున్నారా అని విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు.పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అలాగే ఉపాధ్యాయురాలు కూడా విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, అలాగే చదువులో వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ద పెట్టి వారిని ప్రోత్సహించి జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ దుర్గాభవాని, వైస్ ప్రిన్సిపాల్స్ షభానా, కావ్య, వార్డెన్ లలిత,ఉపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జన్మదిన వేడుకలు





అక్షర విజేత వర్ధన్నపేట

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద అభిమానులు, పార్టీ శ్రేణుల మధ్య కేక్‌ను కట్ చేసి అభిమానులకు తినిపించి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్,కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి యాదగిరి గౌడ్,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్,ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్,బచ్చల స్వామి,ఎండి అక్బర్,కుల్ల యాకాంతం,పులి శ్రీనివాస్, చీటూరి రాజు,గడ్డం సమ్మయ్య,ఎద్దు రాజు,ఎద్దు శ్రీనివాస్,గుంటి కుమారస్వామి,జోగుల పరశరాములు,ఎండి దాదాసాహెబ్, బూడిద శ్రీనివాస్ ,దుప్పెల్లి ఏలియా,మంద భాస్కర్,యూత్ కాంగ్రెస్ నాయకులు మైదం రంజిత్, మైదం వెంకటేష్,మల్లెపాక రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

అక్షర విజేత వీపనగండ్ల:



వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోవర్ధనగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు విద్యార్థులు ఉపాధ్యాయులు జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, వివిధ హెూదాలోని అధికారులుగా ఒకరోజు విధులు నిర్వహిస్తూ ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఎంతోమంది మేధావులను తయారు చేసే వ్యక్తి ఉపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు దీపిక, భాను ప్రకాష్, ఉపాధ్యాయులు కురుమయ్య తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అక్రమంగా డంపు చేసిన ఇసుక స్వాధీనం

అక్షర విజేత కొండపాక



కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో అక్రమంగా డంపు చేసిన 30 టన్నుల ఇసుకను టాస్క ఫోర్స్ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన రేగులపల్లి పద్మారెడ్డి వ్యవసాయ పొలం వద్ద దండుగుల కనకయ్య అనే వ్యక్తి ఇసుకను అక్రమంగా డంపు చేశాడు. ఎలాంటి అనుమతులు లేకుండా డంపు చేయడంతో నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంతారం సమీపంలో ఉన్న జర్నలిస్టుల ప్లాట్లను సర్వే చేసి సమస్య పరిష్కరించండి తాసిల్దార్ కు కూడిన జర్నలిస్టులు



అక్షర విజేత, తాండూరు

తాండూర్ మండలంలోని అంతారం గ్రామానికి సమీపంలోని జర్నలిస్టుల కోసం కొనుగోలు చేసిన ప్రైవేటు స్థలాన్ని వెంటనే సర్వే చేయించి సమస్య పరిష్కరించాలని కోరారు. మంగళవారం తాండూర్ నియోజకవర్గనికి చెందిన సీనియర్ జర్నలిస్టులు. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చారి, రాష్ట్ర ప్రతినిధులు వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో తాండూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తారా సింగ్ కు కలిసి సర్వే చేయించాలని కోరారు. తాండూరు మండలం అంతారం గ్రామం శివారులోని సర్వే నంబర్-166, 117లో గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రైవేటు స్థలాన్ని జర్నలిస్టుల ఇల్లు ప్లాట్లు కోసం అప్పట్లో కొనుగోలు చేశామని. సమీపంలో ఉన్న కొంత భూమిని ఇతర యజమాన్యుల వద్దా రికార్డు చూపిస్తుందని. దీంతో సమస్య నెలకొందని వివరించారు. భూమి ఒక చోట రికార్డు మరోచోట చూయిస్తుంది. కాబట్టి మండల సర్వే ద్వారా అప్పట్లో జర్నలిస్టు ఎంత కొనుగోలు చేశారు. అదే రికార్డుకు తగినట్లు ఉండే విధంగా సర్వే నిర్వహించాలని. తాసిల్దార్ తార సింగ్ ను కోరారు. తాసిల్దార్ తారా సింగ్ సానుకూలంగా స్పందిస్తూ తాసిల్దార్ మాట్లాడుతూ మండల సర్వేయర్ మహేష్ సెలవులో ఉన్నారని విధుల్లో చెరగని సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాసిల్దార్ తారసీమ కలిసిన సీనియర్ జర్నలిస్టులు వెంకట్ రెడ్డి, ప్రభాకర్, లింగేష్, యాస వెంకట్ రాంరెడ్డి, సంగమేశ్వర్, శాంతి, శివానంద్, తదితరులు ఉన్నారు

## రైతుల విజ్ఞప్తి మేరకు కట్లేరుకు నీటిని విడుదల చేయించిన.. బండారు

అక్షర విజేత ఎర్రుపాలెం:





కట్లేరు ప్రాజెక్టు ఆయకట్టుకు రెండో పంట సాగుకు నీటి కొరత ఉన్నందున స్థానిక రైతుల విజ్ఞప్తికి స్పందించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనుమతితో పెనుబల్లి మండలం కొండ్రుపాడు ఎస్కేప్ (88 కె ఎం) వద్ద ఎన్ఎస్పి మెయిన్ కెనాల్ నుంచి మంగళవారం సాయంత్రం సంబంధిత అధికారులతో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసరావు మాట్లాడి తక్షణమే నీటిని విడుదల చేయించేందుకు కృషి చేశారు. రైతు బాంధవుడు కనుక రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిత్వం కలిగిన మనిషి బండారు అని వారికి ఎర్రుపాలెం మండలం ఆయకట్టు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు

## పెద్ద రాజమూరు పాఠశాలలో బ్యాగుల వితరణ.

అక్షర విజేత దేవరకద్ర




పెద్దరాజమూరు పాఠశాలలో విద్యా అభివృద్ధి వేదిక , మహబూబ్ నగర్ నిర్వాహకులు సందర్శించి, విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యా అభివృద్ధి వేదిక నిర్వాహకులైన జి సత్యనారాయణ, హేమచంద్రుడు,బాలు యాదవ్ శివ కుమార్, కోయిల్ సాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత గారు, ఉపాధ్యాయులు కేశంకర్ వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి



కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎన్. రామస్వామి, వి. కిషన్ హాజరై విద్యార్థులకు సైన్స్ సంబంధిత అంశాలపై అనేక విషయాలను వివరించారు. ప్రొఫెసర్లు మాట్లాడుతూ భారతదేశంలో అనేక పరిశోధనలు జరగాల్సి ఉందని వివరించారు.

## వాటర్ ట్యాంక్ బ్లీచింగ్ మరమ్మత్తులు చేయించిన సెక్రటరీ

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం బూరుగూడ గ్రామపంచాయతీ పరిధిలో వేసవి కాలం కావడం వలన గ్రామ ప్రజలకు తాగు నీటి ఇబ్బంది కలగకుండా మంగళవారం గ్రామ సెక్రెటరీ ఎం. స్వప్న వాటర్ ట్యాంక్ పైకి వెళ్ళి ట్యాంక్ లో బ్లీచింగ్ పౌడర్ వేసి శుభ్రం చేయడం జరిగింది. అలాగే వాటర్ లీకేజీ సమస్య వాల్ మరమత్తులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస వేతనం చెల్లించాలి



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలం దరిగాం, బట్టుపల్లి గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండలో పనులు పనిచేస్తున్నా గిట్టుబాటు ధర ఇవ్వడం లేదన్నారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం.

### -జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్.



అక్షర విజేత దేవరకద్ర

సమాజంలో పాత్రికేయులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయం (పాత ఎంపీడీవో) ఆఫీస్ దగ్గర దేవరకద్ర, కౌకుంట్ల,జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ నీ ఎన్నుకున్న సందర్భంగా వారిని ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కోన రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పాత్రికేయులు పనిచేస్తున్నారని అన్నారు. అందువల్ల పాత్రికేయుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండి, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం దేవరకద్ర, కౌకుంట్ల, జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, మండల అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎల్లా స్వామి, ముఖ్య సలహాదారుడు శ్రీనివాసులు, కోశాధికారిగా ఎండి యాకుబ్, సభ్యులుగా రాజేందర్ గౌడ్, రఘువీర్, సంతోష్,షఫీ, లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు :

### తాహసిల్దార్, పున్నచందర్



అక్షర విజేత బోనకల్ :

మండల పరిధిలో కలకోట వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కార్యాలయ సిబ్బందితో కలసి మంగళవారం అదుపులోకి తీసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు కలకోట వాగు నుంచి, అక్రమ ఇసుక తోలుతున్న ట్రాక్టర్ ను మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అదుపులోకి తీసుకొని ఏటువంటి అనుమతులు లేకపోవడంతో, ట్రాక్టర్ ను సీజ్ చేసి తన కార్యాలయానికి తరలించారు,ట్రాక్టర్ యజమానికి నిబంధనల ప్రకారం అయిదు వేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు.ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.





**-ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.**

**-మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ.**

**-మెనూ ప్రకారం భోజనం అందించాలి.**

**-జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి.**

అక్షర విజేత దేవరకద్ర

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. మంగళవారం కౌకుంట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ విజయేంద్రి బోయి ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించి, కార్యాలయంలో సిబ్బంది కొరత గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ భూములు,వివిధ అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకునారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు వాలీబాల్ ఆటలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదిలో పాఠంశాలను బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. విద్యార్థులు గణితం తదితర సబ్జెక్టులో మెరుగైన ఫలితాలు వచ్చేలా చదవాలని ఇందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నదం చేయాలన్నారు. పాఠశాలకు సరిగ్గా హాజరుకాని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉండాలని అవసరమైతే మల్టీపర్పస్ వర్కర్ల ద్వారా పనులను చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నానమైన భోజనం అందించాలన్నారు. కలెక్టర్ భోజనశాల తో పాటు వండిన భోజనం రుచి చూశారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, సులభ పద్ధతిలో బోధన చేయాలని, మెరుగైన ఫలితాలను సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, తాహసిల్దార్ రెహమాన్, ప్రధానోపాధ్యాయులు ఫాతిమా, వ్యాయామ టీచర్ జయంతి, గ్రామ ప్రజలు ,షేక్ అబ్దుల్ జాంగిర్, శ్రీనివాసులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీ అవగాహన సదస్సు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

గ్రామ ఇందిరమ్మ ఇండ్ల అవగాహన సదస్సు రాయపోల్ గ్రామపంచాయతీలో నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, రాయపోల్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ కె.వెంకటమ్మ, హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ రామచంద్రయ్య, సెక్రటరీ అలివేలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల శేఖర్, గోదల శ్రీనివాస్ రెడ్డి, హనుమండ్ల నరేందర్, రాసుల రాములు, మంకాల లావణ్య, అచ్చన విజయ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయం, శ్రీ నగరేశ్వర దేవాలయం

**-తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మదాయ శాఖ నోటిఫికేషన్ జారీ**

**-దరఖాస్తులకు ఆహ్వానించిన దేవాదాయ శాఖ**

**-ప్రకటించిన ఈఓ తాడెం నరేందర్**

**-ఆసక్తిగలవారు 20 రోజులలో దరఖాస్తులు**







అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణంలోని శ్రీ సద్గురు పోట్లీ మహారాజ్ దేవాలయం, మరియు శ్రీ నగరేశ్వర స్వామి రెండు దేవస్థానములు పాలక మండళ్ల ఏర్పాటుకు దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయా దేవాలయాల ఈఓ తాడెం నరేందర్ తెలిపారు. దేవాదాయ శాఖ చట్టం ప్రకారం రెండు దేవాలయాల్లో ట్రస్టు బోర్డు సభ్యుల నియామకం కోసం హైదరాబాద్ దేవాదాయ శాక కమీషనర్ ఈ నోటిఫికేషన్ జారి చేయడం జరిగిందని చెప్పారు. నోటిఫికేషన్ విడుదలైన 20 రోజుల్లోపు అసక్తిగలవారు దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

# ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశం అధ్యక్షులుగా కూన చిన్నారావు

**-జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి ఐక్యత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన చిన్నారావు**

అక్షర విజేత అశ్వారావుపేట



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఐక్యత ప్రెస్ క్లబ్. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల పాత అధ్యక్షులు ఉదయ రాఘవేంద్రరావుని మరియు కొంతమంది కార్యవర్గ సభ్యులను కొన్ని కారణాలవల్ల తొలగించి కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కూనచిన్నారావు. కార్యదర్శిగా పామర్తి మధు. కోశాధికారిగా చిన్నం శెట్టి వెంకట నాగబాబు. ఉపాధ్యక్షులుగా కాంద్రు కోట ఉదయ్ కుమార్. మద్దు రవికుమార్. సహాయ కార్యదర్శిగా మడకం వెంకన్నబాబు. దాది సంటి. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై స్పందించి వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.రాష్ట్రంలో జర్నలిస్టులపై జరిగిన దాడులపై దాడులను అరికట్టాలని.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వెంటనే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయాల నుంచి ఇంటి వరకు రాత్రిపూట రవాణా సదుపాయం కల్పించాలని విన్నవించారు. అలాగే ఇతర రాష్ట్రాల మాదిరిగా జర్నలిస్టులకు పెన్షన్ విధానం కూడా అమలు చేయాలని తెలిపారు. చిన్న పేపరు పెద్ద పేపర్ అని తేడా లేకుండా.అక్రిడిటెషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో. కార్యవర్గ సభ్యులు.మధు ప్రశాంత్. గోళ్ళ నవీన్ కుమార్. శివశంకర్. కురసం రవి. ఆకుల శ్రీను. నారందిలీప్ కుమార్. తోకల రాంబాబు.అల్లాడి మాధవరావు. బాలిని శివన్నారాయణ. తదితరులు పాల్గొన్నారు,

అక్షర విజేత

05 బుధవారం మార్చి, 2025

# విద్యార్థులు బాగా చదివి పరీక్షలు రాయాలి





**-ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 ఎస్ ఎస్ 144 సెక్షన్ అమలు**

**-పరీక్ష కేంద్రానికి ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దు**

**-15 నిమిషాలకే పరీక్షా కేంద్రాల గేట్లు క్లోజ్**

**-నిమిషం నిబంధన స్థానంలో కొత్త రూల్**

**- హాల్ టిక్కెట్ల పైనే సెంటర్ల లోకేషన్ ముద్రణ**

**- సీసీ కెమెరాల నిఘాలో పరీక్షల నిర్వహణ**

**- తాండూరు కస్టోడియన్లు కృష్ణయ్య, కిష్టప్ప**

అక్షర విజేత, తాండూరు

తాండూరులో ఇంటర్ మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు కస్టోడియన్లు కృష్ణయ్య, కిష్టప్పలు తెలిపారు. ఇంటర్ పరీక్షల సందర్భంగా తాండూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏ, బీ సెంటర్లు, సింధు బాలికల జూనియర్ కళాశాల, సిద్ధార్థ జూనియర్ కళాశాల, భాష్యం కళాశాలతో పాటు హైదరాబాద్ రోడ్డు మార్గంలోని టీఎంఆర్జేసీ, టీఎస్ డబ్ల్యూఆర్ కళాశాలలో మొత్తం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో సుమారు 10 వేల 800 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో దాదాపు 9 వేల 380 మంది, ఒకె షనల్ విభాగంలో సుమారు 8వేల మంది పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు. అయితే పరీక్షా కేంద్రాలలో 15నిమిషాల ముందుగానే గేట్లు మూసివేయడం జరుగుతుందని, విద్యార్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థుల హాల్ టికెట్లపైనే పరీక్షా కేంద్రాల లోకేషన్ ముద్రించడం జరిగిందన్నారు. ఈ సారి పరీక్షా కేంద్రాలలో ఒక్క నిమిషం నిబంధన అమల్లో లేదని, 9గంటల తరువాత 5 నిమిషాల వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. ఆ తరువాత విద్యార్థులను అనుమతించడం జరగదన్నారు.అన్ని పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఆన్‌లో ఉంటాయని, వాటి నిఘాలోనే పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఎలాంటి వాచ్‌లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకరావడం నిషేధించడం జరిగిందన్నారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ జరగకుండా జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సదుపాయాలతో పాటు మెడికల్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, భయాందోళనకు గురికాకుండా పరీక్షలకు ప్రశాంతంగా హాజరు కావాలని సూచించారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిరుపేద ఆదివాసీల ఇండ్లను దౌర్జన్యంగా కూల్చివేసిన

# ప్రభుత్వ టీచర్లను కలెక్టర్ తక్షణమే సస్పెండ్ చేయాలి

**- జై ఆదివాసి యువశక్తి రాష్ట్ర నాయకురాలు ఈసం ఇందు**

అక్షర విజేత వెంకటాపురం. నూగురు :



ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం ఆకుల వారి ఘనపురం రెవెన్యూ సర్వేనెంబర్ 209 లో గల ప్రభుత్వ భూమిలో స్థానిక ఆదివాసీలు ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న భూమిని ఆకుల వారి ఘనపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ టీచర్లు అయినా కోడి వెంకటేశ్వర్లు అతని భార్య ఇద్దరు ఈ ప్రభుత్వ భూమి తమదేనని వలస గిరిజనేతలతో చేయి కలిపి ఆదివాసీల ఇండ్లను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఈసం ఇందు ఆరోపించారు. ఏజెన్సీలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతర్లు కొంతమంది ఆదివాసి లీడర్లను ప్రలోభ పెట్టి బినామీలుగా పెట్టుకొని వందలు ఎకరాల భూములను కబ్జా చేసి ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ప్రభుత్వం, అధికారులు కూడా ఆదివాసీల తరఫున న్యాయం చేయడం లేదని పైపెచ్చు ప్రశ్నించిన ఆదివాసుల మీదనే తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయని తెలియజేశారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా అనేక భూములు అన్యక్రాంతం అవుతున్న రెవెన్యూ వ్యవస్థ గిరిజనేతర వ్యక్తులు ఇచ్చే మామూళ్లకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఏజెన్సీలోని చట్టాలను కాపాడడానికి ఐ.ఏ.ఎస్ ఐ.పీ.ఎస్ అధికారులను ప్రభుత్వం నియమించిన కూడా చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన కోడి వెంకటేశ్వర్లు 6 నెలల క్రితం గిరిజనేత కిరాయి ముఠాను పట్టుకుని రాత్రికి రాత్రి వారు ఇనుప రాడ్లు, ట్రాక్టర్ డోజర్ తో వచ్చి విచక్షణారహితంగా దాడి చేసి ఇండ్లు కూల్చి హత్యాయత్నం చేసినా వారిపై స్థానిక పోలీసు వారికి ఫిర్యాదు చేసిన కూడా వారిపై చర్యలు లేవని అది అలుసుగా తీసుకొని మళ్ళీ ఈరోజు దాడికి తెగబడ్డారని ఆరోజు పోలీస్ డిపార్ట్మెంట్ కఠినంగా చర్యలు తీసుకొని ఉంటే నేడు ఈ స్థితి వచ్చేది కాదని పైగా పోలీసు డిపార్ట్మెంటు మొత్తం తన వైపే ఉందని చెప్పుకుంటూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆమె ఆవేదన చెందారు. ఆదివాసుల మైన మేము భారత రాజ్యాంగం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏరియాలోని సెంటు భూమిని కూడా అనుభవించే హక్కుదారులమని ఈ విషయాన్ని అధికారులు గమనించాలని లేనిపక్షంలో అధికారులపై కోర్టు మెట్లు ఎక్కడానికి తాము సిద్ధమేనని అని తెలిపారు. కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా చట్ట ప్రకారం ఏజెన్సీలోని భూమి కి హక్కుదారులమైన ఆదివాసులపై దాడికి తెగబడి వారి ఇండ్లను కూల్చివేసిన కోడి వెంకటేశ్వర్లు అతని భార్య ప్రభుత్వ టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని వారికి సహకరించిన గిరిజనేతరుల పై ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ కేసు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో జై ఆదివాసి యువశక్తి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు రిలే నిరాహార దీక్షలు న్యాయం జరిగే వరకు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడే సులోచన కృష్ణవేణి,రేణుక, జాను, తదితరులు పాల్గొన్నారు

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న రౌడీషిటర్ నవీన్, మరోవ్యక్తి అరెస్ట్

**-ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ**

అక్షర విజేత/ఖమ్మం(అర్బన్) ఖమ్మం :




గత కాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ ముద్దంగుల నవీన్(29) తో పాటు పాత నేరస్తుడు మంజుల విజయ్ కుమార్ (27) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.విజబుల్ పోలీసింగ్ లో భాగంగా సోమవారం బిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా ద్వారక నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందుతులు ముద్దంగుల నవీన్,మంజుల విజయ్ కుమార్ గా గుర్తించి అరెస్ట్ చేసినట్లు వివరాలు తెలిపారు.గత నెల 9 న ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపై వెళుతున్న వ్యక్తి అపి బెదిరించి బ్యాగ్ లో వున్న

**30,000/-రూపాయలు**

లాక్కొని పారిపోయారని,అదేవిధంగా అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిరాజునగర్ లో గత నెల 14వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కొనటానికి ప్రయత్నించగా అతను ప్రతిఘటించడంతో వీరిద్దరూ పారిపోయినారని పోలీసుల విచారణలో నిందుతులు వెల్లడించారని తెలిపారు.ఎవరైనా మోటార్ సైకిల్ మీద బ్యాగులల్లో డబ్బులు తీసుకు వెళ్తున్న వారిని గమనించి వారిని అడ్డగించి డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారని అన్నారు.ఈ కేసులోని మొదటి వ్యక్తి అయినా నవీన్ ఖమ్మంలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు చేస్తూ సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అలాగే రెండు హత్యయత్నంతో పాటు సుమారుగా 10 కేసులలో నిందుతుడుగా వుండి జైలుకు పోయి బెయిల్ పై వచ్చినట్లు తెలిపారు.ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉందని పెర్కొన్నారు.మరో నిందుతుడు మంజుల విజయ్ కుమార్ పై 2021 సంవత్సరంలో ఖమ్మం అర్బన్ పోలీసులలో గంజాయి కేసు కూడా ఉందని తెలిపారు.వీరి నుండి ఒక స్కూటీని సెల్ ఫోన్ స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.

## మొదటి పూర్తి నిడివి ఉత్తమ టాకీ చిత్రం




కొన్ని సినిమాలు కథ, లేదా అందులోని నటీనటుల నటన వల్ల కాక అవి వచ్చిన కాల మాన పరిస్థితులు, ప్రభావితం చేసిన ఆ తరువాతి సిని వాతావరణం కారణంగా ఈ రోజుకీ క్లాసిక్ చిత్రాలుగా నిలిచి ఉంటాయి. అలాంటి ఓ క్లాసిక్ 1929లో వచ్చిన "ది బ్రాడ్వే మెలడీ". అప్పటిదాకా సినిమా అంటే హాలివుడ్ లో మూకీలే. మూకీలు టాకీలుగా మారడం ఈ సినిమాతోనే మొదలయింది. పైగా సినీ ప్రపంచంలో ఎన్నో కొత్త పరిణామాలకు బీజం వేసిన సినిమా ఇది. అలా ఉత్తమ చిత్రంగా ఆస్కార్ పొందిన మొదటి సౌండ్ సినిమాగా 'ది బ్రాడ్వే మెలడి' శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయింది.

హారియట్, క్వీనీ మహెూనీ లు అక్కా చెల్లెళ్లు. బ్రాడ్వేలో డాన్సర్లుగా ఎదగడానికి వీళ్లు న్యూయార్క్ నగరం వస్తారు. హారియట్ ని అందరూ హాంక్ అని ముద్దుగా పిలుస్తారు. ఈమె క్వీనీ కన్నా పెద్దది. తల్లిదండ్రులు లేకపోవడంతో హాంక్, క్వీనీ బాధ్యతను తీసుకుంటుంది. క్వీనీ ఆమె చేతుల్లోనే పెరుగుతుంది. హాంక్ నిర్ణయాలకు క్వీనీ ఎప్పుడూ ఎదురు చెప్పదు. హాంక్ ఎడ్డి అనే మరో డాన్సర్‌ని ప్రేమిస్తుంది. వారి వివాహం కూడా నిశ్చయమవుతుంది. అందుకే పని వెతుక్కుంటూ ఆ ఇద్దరు అక్క చెల్లెళ్లు ఎడ్డి ఇంటికే వస్తారు. బ్రాడ్వేలో డాన్సర్లుగా తాము తప్పకుండా ఎదుగుతాం అని హాంక్ నమ్ముతుంది. ఆమెలో ప్రతిభ, పట్టుదల సమపాళ్లలో ఉంటాయి. క్వీనీ చాలా అందంగా ఉంటుంది. అక్క చెబుతే నాట్యం చేస్తుంది తప్ప అందులో ఆమెకి ఏమీ శ్రద్ధ ఉండదు. ఎడ్డి చాలా కాలం తరువాత క్వీనీని చూస్తాడు. ఆమె అందానికి ఆశ్చర్యపోతాడు. మొదటి చూపులోనే ఆమెకు ఆకర్షితుడవుతాడు.ఎడ్డి వీరిద్దరినీ తన డాన్స్ ట్రూప్ మేనేజర్‌కు పరిచయం చేస్తాడు. అయితే వాళ్లు తమ డాన్స్‌ను మేనెజర్‌కు చూపించాలని ప్రయత్నిస్తుంటే అక్కడ ఉన్న కొందరు ఆడపిల్లలు వాళ్ళు తమకు పోటీ అని భావిస్తారు. అందులో ఫ్లో అనే అమ్మాయి పియానో పాడు చేసి వాళ్ల ప్రదర్శన సరిగ్గా కానివ్వదు. హాంక్ కు ఇది కోపం తెప్పిస్తుంది. ఫ్లో తో ఆమె గొడవ పెట్టుకుంటుంది. కంపెనీ యజమాని జాన్ఫీల్డ్ దీనితో చిరాకు పడతాడు. క్వీనీ అందం అతన్ని ఆకర్షిస్తుంది ఆమెకు మాత్రం పని ఇవ్వగలనని అంటాడు. క్వీనీ తన అక్కకు కూడా ఉద్యోగం ఇవ్వమని, ఒక జీతంతోనే ఇద్దరమూ పని చేస్తామని అడుగుతుంది. తన అక్కకు తను ఇలా అడిగినట్లు చెప్పవద్దంటుంది. ఇది ఎడ్డి వింటాడు. హాంక్ పట్ల క్వీనీ కున్న ప్రేమ అతన్ని ఆకట్టుకుంటుంది. క్వీని పై అతని ప్రేమ రెట్టింపవుతుంది. రిహార్సల్‌లో ఈ అక్కాచెల్లెళ్ల నృత్యం జాన్ఫీల్డ్‌కి నచ్చదు. దాన్ని ప్రదర్శన నుండి తొలగిస్తాడు. అయితే ఒక అమ్మాయి డాన్స్ చేస్తూ గాయపడుతుంది. ఆ పాత్ర క్వీనీకి వస్తుంది. అందులో క్వీనీ అందంగా నిలుచుని ఉండడం మాత్రమే చేయవలసింది. అయితే మేకప్ వేసుకుని నిలుచుని ఉన్న క్వీనీ అందరిలో మెరిసిపోతూ కనిపిస్తుంది. ఆమెను అక్కడి యజమానులలో ఒకరైన జాక్ వార్నర్ మోహిస్తాడు. ఇతనికి ప్లే బారు అన్న పేరుంటుంది. ఎడ్డి క్వీనీ గురించి భయపడతాడు. కేవలం అందంతో ముందుకు పోవాలనుకునే డాన్సర్ల మనుగడ కష్టం అని అతనికి తెలుసు.క్వీనీ జాక్‌తో సమయం గడుపుతూ ఉంటుంది. ఇది హాంక్‌కు, ఎడ్డికి కూడా ఇష్టం ఉండదు. జాక్ ఎవరినీ వివాహం చేసుకోడని, ఆడపిల్లలను ఉపయోగించుకోవడం అతని అలవాటని వాళ్లకి తెలుసు. కాని క్వీనీ వారి మాట వినదు. మొదటిసారి అక్కను ఎదిరిస్తుంది. అయితే ఆమె ఎడ్డి ప్రేమలో పడిందని, తన అక్క భవిష్యత్తు కోసం ఎడ్డిని మర్చిపోవాలని జాక్‌తో తిరుగుతుందని అర్థం అవుతుంది. ఎడ్డి ఆమెకు తన మనసు తెలియపరుస్తాడు. కాని అది జరగదని, తన అక్క అతన్ని ప్రేమిస్తుందని చెప్పి క్వీనీ మరోసారి జాక్‌తో కలిసి బైటికి వెళుతుంది.హాంక్ ఆమెను ఆపాలనుకుంటుంది. ఆ సమయంలో ఎడ్డి, క్వీనీల మధ్య జరిగే ఘర్షణను గమనించిన హాంక్‌కు వాళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, తన చెల్లెలు తన కోసమే ఎడ్డిని తిరస్కరించి జాక్‌తో తిరుగుతూ ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటుందని అర్థం అవుతుంది. ఆమె చాలా బాధపడుతుంది. ఎడ్డిని ఆమె నిజంగా ప్రేమిస్తుంది. తన కాబోయే భర్తగా నిర్ణయించుకుంటుంది. కాని ఎడ్డి కూడా క్వీనీని ప్రేమిస్తున్నాడని తెలిసిన తరువాత ఆమె ఎడ్డిని క్వీనీ దగ్గరకు వెళ్లమని, ప్రేమను సాధించుకొమ్మని చెబుతుంది. ఎడ్డిని తాను ఎప్పుడూ ప్రేమించలేదని, బ్రాడ్వేలో డాన్సర్‌గా అతను తనకు ఉపయోగపడతాడని మాత్రమే అతనితో కలిసి తిరుగుతున్నానని చెబుతుంది. ఎడ్డి ఇది నమ్ముతాడు. అతనిలో అప్పటి దాకా ఉన్న అపరాధ భావన మాయమౌతుంది. క్వీనీ కోసం జాక్ ఇంటికి వెళతాడు.అక్కడ జాక్ ఇంట్లో పార్టీలో క్వీనీ అన్యమస్కంగా గడుపుతూ ఉంటుంది. ఆమెను శారీరకంగా పొందాలనుకుంటాడు జాక్. క్వీనీ అతన్ని తిరస్కరిస్తుంది. ఇది అతనికి కోపం తెప్పిస్తుంది. అప్పుడే ఆమె కోసం ఎడ్డి అక్కడకు వస్తాడు. ఆమెను రక్షించబోయి దెబ్బలు తింటాడు. జాక్‌ని తిడుతూ ఎడ్డితో క్వీనీ బైటకు నడుస్తుంది.

ఎడ్డి క్వీనీ కోసం వెళ్లిపోయాక హాంక్ ఏడుస్తుంది. చెల్లెలి కోసం ఆనందపడుతూనే, తన ప్రేమ త్యాగం చేయాల్సి వచ్చినందుకు దుఃఖం ఆమెను చుట్టేస్తుంది. ఇక్కడ హాంక్ పాత్రలో బెస్సీ లవ్ మంచి నటన ప్రదర్శించారు. ఎడ్డి, క్వీనీల జీవితం నుంచి తాను తప్పుకోవాలని ఆమె నిర్ణయించుకుంటుంది. తన అంకుల్ అయిన జెడ్ అంతకు ముందు చూపించిన ఉద్యోగాన్ని ఒప్పుకుంటుంది.క్వీనీ, ఎడ్డి హనీమూన్ పూర్తి చేసుకుని హాంక్ ఇంటికి వస్తారు. చెల్లెలుని ప్రేమతో ఆహ్వానించినా హాంక్ ఎడ్డితో పూర్వంలా ఉండలేకపోతుంది. క్వీని తాను గృహిణిగా ఆనందంగా ఉన్నానని, ఇక డాన్స్ చేయనని చెప్తుంది. హాంక్‌ను ఆమె ప్రోగ్రాములు అయిపోయాక తమ దగ్గరకు వచ్చి ఉండమని అడుగుంది హాంక్ దీనికి సమాధానం చెప్పదు. తన కొత్త ఉద్యోగంలోకి తోటి డాన్సర్‌తో కలిసి హాంక్ వెళ్లిపోతుంది. ఇప్పుడు ఆమె పార్టనర్ ఒకప్పుడు తనతో గొడవ పడిన ఫ్లో. ఆ షో కోసం ట్రైన్ ఎక్కుతూ ఆరు నెలలో మళ్ళీ తామిద్దరూ బ్రాడ్వే తిరిగి వస్తామని హాంక్ ఫ్లో తో అంటుంది. తన అక్క కోరిన జీవితాన్ని తాను ఆమెకు ఇవ్వలేకపోయానని క్వీనీ బాధ పడుతుంది. ఎడ్డి ఆమెను ఓదారుస్తుండగా సినిమా ముగుస్తుంది.

ఈ సినిమాను మూకీగానూ రిలీజ్ చెసారట. అప్పట్లో అన్ని థియేటర్లలో సౌండ్ సినిమాను ప్రదర్శించే సదుపాయాలు లేకపోవడంతో ఇది మూకీగానూ, టాకీగానూ ఒకేసారి రిలీజ్ అయింది. ఈ సినిమాను నిర్మించింది ఎమ్.జీ.ఎమ్. సంస్థ. ఇది వారికి మొదటి టాకీ సినిమా. మొదటి టాకీ మ్యూజికల్ కూడా. ఈ సినిమాకు 1935, 40 లలో రెండు సీక్వెల్స్ వచ్చాయి. అలా సీక్వెల్స్ వచ్చిన మొదటి మ్యూజికల్ కూడా 'ది బ్రాడ్వే మెలడీ' నే. ఆ సీక్వెల్స్ పేర్లు కూడా ఇదే అవడం గమనార్హం.